https://vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది..

పేజీలు : 6

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం / అక్టోబర్ 9 / 2022

https://vijayamdaily.com





# సత్తుపల్లిలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**సత్తుపల్లి:** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం సత్తుపల్లి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని గౌరిగూడెం, బేతుపల్లి, నారాయణపురం గ్రామాలను సందర్శించారు. గౌరిగూడెంలో బండి ప్రతాప్ రెడ్డి ఇటీవల మరణించగా ఆయన చిత్రపటం వద్ద నివాళ్లర్పించి , కుటుంబ సభ్యులను ఓదార్చారు. బేతుపల్లిలో దొడ్డా శ్రీనివాసరావు తల్లి దశదిన కర్మలో పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళ్లర్పించారు. పవిత్ర ఆత్మకు శాంతికలగాలని దేవుణ్ణి ప్రార్థించారు.

నారాయణపురం గ్రామంలో ఒక్కరోజు వ్యవధిలో మరణించిన నిరంజన్ రెడ్డి తల్లి, కుమార్తెల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి–గణేష్, మురళీరెడ్డి, మందపాటి ముత్తారెడ్డి, టెక్నో కృష్ణారెడ్డి, గ్రాండ్ మౌలాలీ, ఇమ్మినేని ప్రసాద్ రావు, కమల్ పాషా, కేవీఆర్, నరుకుళ్ల అప్పారావు, ధనుంజయ్, సాయిలు, బాల సత్యనారాయణ, బీసీ సంఘం నాయకులు నారాయనవరకు శ్రీనివాస్, సుబ్బారెడ్డి, మానస నాని, కాస్టాల నరేంద్ర, బత్తుల భరత్, లింగాల సత్యంబాబు, బత్తుల రాము, రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.



కుమురం భీం విగ్రహ ఆవిష్కరణలో మాజీ ఎంపీ పొంగులేటి

**దమ్మపేట:** జల్... జంగల్... జమీన్ అనే నినాదంతో నిజాం ప్రభుత్వాన్ని హడలెత్తించి, ఆదివాసీ హక్కుల కోసం సాగిన పోరాటంలో అసువులు బాసిన గిరిజన ముద్దుబిడ్డ , గొండు బెబ్బులి కుమురం భీం అని తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. దమ్మపేట మండలంలోని మారప్పగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన కుమురం భీం విగ్రహ ఆవిష్కరణలో పొంగులేటి పాల్గొని మాట్లాడారు. ఆదివాసీల పై నిజాం నవాబు సాగించిన దోపిడి, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించి ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీకగా కుమురం భీం చరిత్రలో నిలిచిపోయారన్నారు. యుక్తవయస్సులోనే తన జాతి ప్రజల కోసం ప్రాణాలర్పించిన అలాంటి మహనీయుణ్ణి ఆదర్శంగా తీసుకోవాలని నేటి తరం యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు, అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, తెరాస జిల్లా నాయకులు మట్టా దయానంద్, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, జారె ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

### దమ్మపేటలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

#### –బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన అభిమానులు

దమ్మపేట: తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం దమ్మపేట మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పొంగులేటి అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పొంగులేటికి బైక్ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా మండలంలోని మందలపల్లి, మారప్పగూడెం, పాతచీపురుగూడెం, కొత్తూరు, బంజర, కారంవారి గుంపు, లింగాలపల్లి, గండుగల పల్లి, బాలరాజుగూడెం, దిబ్బగూడెం, జగ్గారం, బూర్గుంపు, టీఎం గుంపు, చెన్నువారి గుంపు, కొడిశలగూడెం, అంకంపాలెం, ఎర్రగుంపు, సుధాపల్లి, పట్వారిగూడెం, మల్కారం తదితర గ్రామాలను సందర్శించారు. బాధిత కుటుంబాలను ఓదార్చి ఆర్థికసాయాలను అందజేశారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, జిల్లా నాయకులు మట్టా దయానంద్,జారె ఆదినారాయణ తదితరులు ఉ న్నారు.

## ప్రతిభ గల విద్యార్థికి స్వచ్ఛంద సంస్థ సాయం

వైరా అక్టోబర్ 08 ( విజయం న్యూస్): వైరాకు చెందిన కొదుమూరు శ్రీనివాస తేజ పదవ తరగతిలో 10 పై 10 జీపీఏ తెచ్చుకొని ప్రతిభ కనబరిచాడు. ఇంటర్మీడియట్ ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో మేమున్నాము స్వచ్ఛంద సంస్థను సంప్రదించాడు. దాతలు





శ్రీపాద శ్రీవారి అనూష నాథ్, ప్రియాంష్ ఉత్కూరీ దంపతులు అందించిన సహకారంతో సంస్థ తరపున (30,800/-) ముప్పై వేల ఎనిమిది వందలు రూపాయలు వైరా ఎసిపి యమ్. ఏ రెహ్మాన్ గారి చేతుల మీదుగా విద్యార్థికి అందించడం జరిగింది. స్వచ్ఛంద సంస్థ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడాన్ని వైరా ఏసిపి మేమున్నాము సంస్థ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తోట సుధీర్, సింగు హేమంత్, సింగు బద్రి, కే సత్యనారాయణ, రంగా కమల్, ఎస్ జయంత్, బానోత్ ఉమా, గంధం వరుణ్ భార్గవ్ లు పాల్గొన్నారు.

## మునుగోడు ప్రచారానికి
# మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

### మంత్రికి కీలక బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి కేసీఆర్

**ఖమ్మం–విజయం న్యూస్:** మునుగోడు ఉప ఎన్నిక దృష్ట్యా క్షేత్ర స్థాయిలో పర్యటించి పార్టీ గెలుపుకు కృషి చేయాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు సీఎం కేసీఆర్ కీలక బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు మంత్రి పువ్వాడను మునుగోడు నియోజక వర్గంలోని పలు గ్రామాలకు ఇంఛార్జిగా నియమించారు. తన వాక్చాతుర్యంతో బీజేపీ, కాంగ్రెస్ నాయకులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముప్పుతిప్పలు పెడతారని గమనించిన అధిష్టానం ఈ బాధ్యతలను ఆయనకు అప్పగించింది.



ఇప్పటికే గతంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇంఛార్జి బాధ్యతలను ఇచ్చి ప్రచారంను హోరెత్తించి పార్టీ విజయానికి కృషి చేశారు ఆనాడు ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించి విజయఢంకా మోగించింది. రాజకీయంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అనుసరిస్తున్న విధానం, తన చాణక్యం, వ్యూహాలకు ప్రతివ్యూహాలు రచనలో ప్రతిపక్షాలు విఫలమయ్యాయని ఆ పార్టీల నాయకులే చెవులు కొరుక్కుంటున్నారు ఈ నేపథ్యంలో మునుగోడు ఉప ఎన్నికలో అధికార టీఆర్ఎస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది. ఇక సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మునుగోడు మండలంలోని కొరిత్కల్, దుబ్బకాల్వ గ్రామాల్లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా పర్యటించ నున్నారు. గురిపెట్టిన బాణంలాంటి వ్యూహం, కాలాన్ని సైతం మార్చగల కర్తవ్యం, మంత్రముగ్ధం చేసే మాట, పరిణత, ఉద్దండుల్ని మించిన రాజకీయ చతురత ఇవన్నీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లో మెండుగా ఉన్నందున కేసీఆర్ సైతం ఆయనకు ఎన్నికలో కీలక బాధ్యతలను ఇచ్చారు.

### పేకాట స్థావరాలపై
# పోలీసుల దాడులు
### 8 మంది పేకాట రాయుళ్ళు అరెస్ట్

**మణుగూరు అక్టోబర్ 08 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు మండలంలోని రామానుజవరం గ్రామంలో పేకాట స్థావరాలపై సీఐ ముత్యం రమేష్ ఆధ్వర్యంలో ఎస్సైలు ఇమ్మడి రాజ్ కుమార్, బట్ట పురుషోత్తంలతో కలసి పక్కా సమాచారం మేరకు శనివారం అర్ధరాత్రి దాడులు నిర్వహించారని సమాచారం ఈ దాడులలో8 మందిని అదుపులో తీసుకొని 16 వేల రూపాయల నగదు ని స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారని సమాచారం.



# పోడు భూముల సర్వేకి అధికారులకు ప్రజలు సహకరించాలి

- మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు



**మణుగూరు అక్టోబర్ 08 (విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోడు భూముల సర్వే కార్యక్రమానికి అధికార యంత్రాంగానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే శ్రీ రేగా కాంతారావు ఆదేశాల ప్రకారం ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని మణుగూరు జడ్పిటిసి పోశం నర్సింహారావు అన్నారు శనివారం నాడు పోడు భూముల సర్వే కార్యక్రమం మణుగూరు మండలం తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో జరిగింది ఈ కార్యక్రమంలో మణుగూరు మండల తాసిల్దార్ శ్రీ నాగ రాజు తో కలిసి ప్రత్యక్షంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల సర్వే కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని ఇందుకు పోడు రైతులు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గిరిజన ఆదివాసి ప్రజల పట్ల ప్రత్యేక అభిమానంతో వారు గత అనేక ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకి పట్టాలను ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైన నిర్ణయం గా ఆయన అభివర్ణించారు ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో తరబడి సాగు చేసుకుంటున్న సన్న చిన్న కారు ఆదివాసి గిరిజన ప్రజలకి ప్రభుత్వ నిర్ణయం సువర్ణ అవకాశం అని ఆయన అభివర్ణించారు సర్వే కార్యక్రమానికి సహకరించడం ద్వారా మీ భూములకి పట్టాలను ప్రభుత్వం మంజూరు చేయుటకు అధికార యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరినారు ఈ కార్యక్రమంలో మణుగూరు మండల తాసిల్దార్ శ్రీ నాగరాజు తో గూడెం గ్రామ సర్పంచ్ బొగ్గం రజిత, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ధనుంజయ, పంచాయతీ కార్యదర్శి జె విజయ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు ముత్యం బాబు, తదితరులు పాల్గొన్నారు.

### దమ్మపేటలో మాజీ ఎంపీ
# పొంగులేటి పర్యటన

- బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన అభిమానులు

**దమ్మపేట/అశ్వరావుపేట అక్టోబర్ 8(విజయం న్యూస్):** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం దమ్మపేట మండలంలో విస్తృత ంగాపర్యటించారు. ఈ సందర్భంగా పొంగులేటి అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పొంగులేటికి బైక్ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా మండలంలోని మందలపల్లి, మారప్పగూడెం, పాతచీపురుగూడెం, కొత్తూరు, బంజర, కారంవారి గుంపు, లింగాలపల్లి, గండుగల పల్లి, బాలరాజుగూడెం, దిబ్బగూడెం, జగ్గారం, బూర్గుంపు, టీఎం గుంపు, చెన్నువారి గుంపు, కొడిశలగూడెం, అంకంపాలెం, ఎర్రగుంపు, సుధాపల్లి, పట్వారిగూడెం, మల్కారం తదితర గ్రామాలను సందర్శించారు. బాధిత కుటుంబాలను ఓదార్చి ఆర్థికసాయాలను అందజేశారు. అండగా ఉంటానని హామి నిచ్చారు పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ



పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, జిల్లా నాయకులు మట్టా దయానంద్,జారె ఆదినారాయణ తదితరులు ఉ న్నారు.

### ముందుచూపు లేని ప్రభుత్వం...
# పామాయిల్ రైతుకు శాపం...

- మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు
- పామాయిల్ రైతులకు న్యాయం చేయండి
- రైతు కమిటి లలో అందరి రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**అశ్వరావుపేట అక్టోబర్ 8 (విజయం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవటం పామాయిల్ రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు అశ్వారావుపేట మండలవకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగళ్ళపు



చెన్నకేశవరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ సాగు చేయండి అంటు ప్రోత్సహిస్తూ దానికి తగిన మౌళిక వసతులు కల్పించటం లేదన్నారు.డిమాండ్ కు తగ్గ సామర్థ్యం గల ఫ్యాక్టరీలను నిర్మించలేకపోవటం రైతుల పాలిట శాపంగా మారింది అన్నారు స్దానిక ఫ్యాక్టరీ లలో గెలలు దింపడానికి రోజుల తరబడి వేచి ఉండవలిసి వస్తుందన్నారు.ఐదు రోజులు గెలల దిగుమతి కానీవకుండా ఫ్యాక్టరీ మూసి వేయడాన్ని అయన ఘర్షించారు.గెలలు కుళ్లి రైతాంగం నష్టానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.రైతులు ఫ్యాక్టరీకి తీసుకువచ్చిన గెలలను రోడ్డు మీదనే నిలుపుకొని రెండు మూడు రోజులు నిద్ర చేయడం జరుగుతుందని దానివలన రైతుకు రవాణా ఖర్చులు 1000 నుండి పదివేల రూపాయలకు పెరిగిపోతుందని అన్నారు ఇదిలా ఉంటే ఫ్యాక్టరీకి తీసుకువచ్చిన గెలలను నాసిరికం అంటూ గ్రేడింగ్ పేరుతో పక్కన పెడుతున్నారు అలా పక్కన పెట్టిన గెలవలను పల్పు గా మార్చి మరలా అదే రైతుకు టన్నుల లెక్కన అమ్ము తున్నారు అని ఆరోపించారు..రైతుని బాధ పెట్టిన ఏ ప్రభుత్వం కూడా బాగుపడలేదని తొందరలోనే ఈ ప్రభుత్వాన్నికి కూడా ప్రజల బుద్ధి చెబుతారని అన్నారు.

ఒబిసి నాయకుడు తుమ్మా రాంబాబు మాట్లాడుతూ, ప్రస్తుత పామాయిల్ రైతు కమిటి ఊడబొడిచింది ఏమి లేదని,కార్పొరేట్ రైతులు కూర్చుని కమిటి వేసుకోవటం పై అయన విమర్శించారు.ఈ కమిటీలో అన్ని వర్గాల రైతులకు స్దానం కల్పించాలని అయన డిమాండ్ చేసారు.ఇటీవల ఆలస్యంగా అన్లోడింగ్ చేయటం వలన రైతాంగం వేలకొలది రూపాయలు నష్ట పోయారని వారు వాపోయారు.

పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఫ్యాక్టరీ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేసారు లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఉద్యమం చేపడతాదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సుంకవల్లి వీరభద్రరావు మాజీ జెడ్పిటిసి అంకత మల్లికార్జునరావు ఓబీసీ జిల్లా అధ్యక్షులు తుమ్మ రాంబాబు. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బూసి పాండురంగ . జల్లిపల్లి దేవరాజు బండారు మహేష్. తదితరులు పాల్గొన్నారు.

Vijayam TV

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యతిధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున్న మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టీవి తెలుగు న్యూస్ చానల్

# ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక కుమురం భీం

- విగ్రహా ఆవిష్కరణలో మాజీ ఎంపీ పొంగులేటి

**దమ్మపేట/అశ్వారావుపేట అక్టోబర్ 8(విజయం న్యూస్):** యుక్త వయస్సులోనే తన జాతి ప్రజల కోసం ప్రాణాలర్పించిన కొమరం భీమ్ మహనీయుణ్ణి ఆదర్శంగా తీసుకోవాలని నేటి తరం యువతకు పిలుపునిచ్చారు తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిదమ్మపేట మండలంలోని మారప్పగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన కుమురం భీం విగ్రహా ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు.జల్... జంగల్... జమీన్ అనే నినాదంతో నిజాం ప్రభుత్వాన్ని హడలెత్తించి, ఆదివాసీ హక్కుల కోసం సాగిన పోరాటంలో అసువులు బాసిన గిరిజన ముద్దుబిడ్డ , గొండు బెబ్బులి కుమురం భీం అని పేర్కొన్నారు.ఆదివాసీల పై నిజాం నవాబు సాగించిన దోపిడి, దౌర్జన్యలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించి ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీకగా కుమురం భీం చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు, అశ్వారావుపేట



మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, తెరాస జిల్లా నాయకులు మట్టా దయానంద్, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, జారె ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

# చిన్నారిని..ఆశీర్వదించిన..డాక్టర్ మట్టా

**కల్లూరు అక్టోబర్ 08 (విజయం న్యూస్):** మండల పరిధిలో విశ్వనాధపురం గ్రామానికి చెందిన పసుపులేటి వెంకటేశ్వరరావు కుమార్తె "వైష్ణవి" ఓనిల అలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా తెరాస నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.కార్యక్ర మంలో మలిరెడ్డి మురళి రెడ్డి,కె.వి.ఆర్,ఏను గు సత్యంబాబు,ఆలకుంట నరసింహారావు, కంబంపాటి వెంకయ్య నాయుడు, రేపాకుల రామకృష్ణ,ఎనుముల రాము యాదవ్,మనం ప్రభాకర్,ముదిగుండ్ల శ్రీనివాస్ రావు,దుల్ల రామారావు,శ్రీపతి చంద్ర, కంబంపాటి సురేష్, కంబంపాటి అశోక్,పంతులు,నల్లగట్ల పుల్ల య్య,బత్తుల రాము,రెహ్మద్ పాషా తదితరు లు పాల్గొన్నారు.



# క్యాన్సర్ బాధితులకు బిజెపి గిరిజన మోర్చ ఆర్థిక చేయూత

**(ఖమ్మం -విజయం న్యూస్):** క్యాన్సర్ బారిన పడి చికిత్స నిమిత్తం ఆర్థిక స్థోమత లేక నిస్సహాయ స్థితిలో బాధ పడుతున్న ఖమ్మం మూడవ పట్టణానికి చెందిన దోన్ వాన్ సైదా బాయికి ఖమ్మం జిల్లా బిజెపి గిరిజన మోర్చ శాఖ తరుపున కొంత ఆర్థిక సహాయాన్ని ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న సైదాబాయి భర్త అయిన దాసుకి అందచేయడం జరిగింది.సహాయం చేసిన వారిలో రవి రాథోడ్,బి.పి నాయక్,మోహన్,జంపా,కార్తీక్ తదితరులు ఉన్నారు.ప్రస్తుతం సైదాబాయి హైదరాబాదులో చికిత్స పొందుతున్నారు.కావున దాతలు మానవ దృక్పథంతో ముందుకు వచ్చి 7036645736 ఫోన్ పే నంబర్ ద్వారా ఆర్థిక సహాయం చేయగలరని దాసు వేడుకున్నాడు.





# కల్లూరులో డాక్టర్ మట్టాకు ఘనస్వాగతం

- ఆళ్లకుంట..ఆధ్వర్యంలో ఘన స్వాగతం

**కల్లూరు టౌన్, అక్టోబర్08(సూర్య న్యూస్):** మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో కప్పలబంధం రోడ్ లో బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆహ్వా నం మేరకు ఖమ్మం జిల్లా తెరాస నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రత్యేక పూజా కార్య క్రమంలో పాల్గొని పూజలు అందుకున్నారు. అధిక సంఖ్య లో భక్తులు పాల్గొని మట్టా కు ఘనస్వాగతం పలికారు.భారీ జన సంద్రోహం నడుమ కప్పలబంధం రోడ్ బతకమ్మ కమిటీ ఆధ్వర్యంలో మహిళల తో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం కమిటీ వారు దయానంద్ ని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మలిరెడ్డి మురళి రెడ్డి, ఇల్లూరి వెంకటేశ్వరరావు,కె.వి.ఆర్,ఏనుగు సత్యంబాబు,ఆళ్లకుంట నరసింహారావు,బొడ్డు వెంకటేశ్వర రావు, బొడ్డు ప్రసాద్,యనుముల రాము,బత్తుల రాము,బోడిమల్లెల కృష్ణ రెడ్డి, సంఘం మధు,పంతులు,కంబంపాటి వెంకయ్యనాయుడు,నల్లగట్ల పుల్లయ్య,రేపాకుల రామకృష్ణ,రెహ్మద్ పాషా,రంజాన్ కమిటీ సభ్యులు,మహిళలు,యూత్ సభ్యులు తరితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో వీఆర్ఏల రాస్తారోకో

**(కూసుమంచి-విజయం న్యూస్):** 76రోజులుగా వీఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మెను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వీఆర్ఏ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు సమ్మెను ఉధృతం చేసే క్రమంలో కూసుమంచిలో ఖమ్మం సూర్యాపేట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని



నినదించారు.ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వారు తప్పు పట్టారు. ప్రజా ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని, ఇలాంటి నిర్లక్ష్య,అహంకార వైఖరులను విడనాడాలని వీఆర్ఏల మండల అధ్యక్షుడు దారా శ్రీనివాసరావు కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలను తీర్చాలని లేని పక్షంలో మునుగోడులో 500 మంది వీఆర్ఏలు నామినేషన్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.నామినేషన్లు వేయడమే కాకుండా మునుగోలు ఇంటింటికి తిరిగి ప్రచారం కూడా నిర్వహిస్తామని, ప్రగతి భవన్ కి పాదయాత్ర చేస్తామని, అవసరమైతే నిరవధిక నిరాహార దీక్షలకు కూడా ఉపక్రమిస్తామని వీఆర్ఏలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏలు రమేష్, అన్వర్,వీరబాబు, నరేందర్, నర్సింగ్, శ్రీను,అనిల్ నాగమణి అనిత, మాధవి, సుగుణ, ఉపేందర్ ,నరేష్, వెంకన్న పాక్యనాతం, సైదా, భూపతి రంగమ్మ, సావిత్రమ్మ పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్ధంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365

### 60 కుటుంబాలను పరామర్శించి

# ఆర్థిక సహాయం అందించిన "కందాల విజయమ్మ"



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 8 (విజయం న్యూస్):** తిరుమలయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన 60 కుటుంబాలను శనివారం కందాల విజయమ్మ, పర్యటించి కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా మృతి చెందిన వారి చిత్రపటానికి పూలమాలలు వేసి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు తిరుమలాయపాలెం మండలంలోని తాళ్లచెరువు, గోపాలపురం, ఎర్రగడ్డ, కొక్కిరేణి, తిరుమలాయపాలెం, రమణ తండా, పిండిప్రోలు, ఏదుల్లచెరువు, ఎట్టిలపాడు దమ్మాయిగూడెం, గోపాయిగూడెం, గోల్ తండా, తిప్పారెడ్డిగూడెం, రాకాసి తండా, అజ్మీర తండా, జల్లెపల్లి, పాతర్లపాడు, మర్రితండా, చింతల తండా, చంద్రు తండా, మహందాపురం, ఇస్లావత్ తండా, గ్రామాలలో మరణించిన కుటుంబాలకు పదివేల రూపాయలు చొప్పున మండలంలో 6 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడా మంగీలాల్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, ఏలువారిగూడెం, సర్పంచ్ దేవేందర్ రెడ్డి, మంచా నాయక్, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ, సర్పంచ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కొర్లగూడెం పంచాయతీలో తప్పుడు రికార్డులపై...

# చీఫ్ సెక్రటరీ సీరియస్

- **సమగ్ర విచారణ జరపాలని ఆర్డీఓకు కలెక్టర్ ఆదేశాలు**
- **పిర్యాధుదారునికి న్యాయం చేయాలని ఆదేశించిన కలెక్టర్**

**కల్లూరు అక్టోబర్ 08 (విజయం న్యూస్):** మండల పరిధిలో కొర్లగూడెం గ్రామానికి చెంది న ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఆ గ్రామానికి చెందిన రైతు చేసిన ఫిర్యాదుపై రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు జిల్లా స్థాయి అధికారులు స్పందించారు. 2018 నుండి 2022 వరకు లేని భూమిని సృష్టించి అక్రమ పాసు పుస్తకాలు ద్వారా రైతుబంధు పేరుతో ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టి ప్రభుత్వమును, అధికారులను మోసం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల ఉదంతానికి తెరపడనుందా!! తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవిన్యూ కమిషనర్ స్థాయికి చేరిన అక్రమ పాసుబుక్కుల వ్యవహారంపై పరిష్కారం దొరకనుందా??? వేచి చూడాల్సిందేనా..!!

వివరాలు ఇలా ఉన్నాయి...మండల పరిధిలో కొర్లగూడెం రెవిన్యూ గ్రామంలో భూమి లేకుం డా సృష్టించిన 422/ఈ/5 బై నెంబర్ తో పాసుబుక్కులు చేయించుకొని ఆ భూమిని ప్రభుత్వ ఉపాధ్యాయులైన మోదుగు లీల, తన భర్త మోదుగు లక్ష్మయ్యకు బదలాయిం పు చేసిన తీరు..అదే సర్వే నెంబర్లలో భూమి లేకుండా మరికొందరు పాస్బుక్కులు పొందిన విషయంపై అధికారులు ఉదాసీనత ప్రదర్శించ టంతో కొర్లగూడెం పంచాయతీ రాజధానికి చేరింది.గతంలో తమకు జరగబోయే అన్యా యం గ్రహించిన ఫిర్యాదుదారుడు కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి,జాయింట్ కలెక్టర్ ఖమ్మం వారికి..చాట్ల వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేయడం జరిగింది.అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఫిర్యాదుదారుడు రెవెన్యూ శాఖ కమిషనర్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీని సంప్రదించడం జరిగింది.ఫిర్యాదారుడు దరఖాస్తును పరిశీలించిన రెవెన్యూ కమిషనర్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే ప్రభుత్వమును మోసం చేస్తున్న ఉపాధ్యాయులపై మండిపడ్డారు. ఫిర్యాదు దారుడు దరఖాస్తుపై స్పందించన ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరపాలని ఆదేశించినట్లు తెలియ వచ్చింది.అక్రమ పాస్ పుస్తకాల వ్యవహారంపై సమగ్ర విచారణ పూర్తి స్థాయిలో ఉండే విధంగా ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందిగా చీఫ్ సెక్రటరీ కార్యాలయం హైద్రాబాద్ నుండి ఖమ్మంజిల్లా కలెక్టర్ కార్యాలయంకు ఆదేశా లు రావడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ దీనిపై సమగ్ర విచారణ జరిపి నివేదికను సమర్పించాలని ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేశారు.ఎవరైతే ప్రభుత్వ ధనమును అక్రమంగా దండు కొంటూ అక్రమాలకు పాల్పడ్డారో వారిపై శాఖా పరమైన,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదుదారుడు కోరారు. అయితే గతంలో మాదిరి గానే అధికారులు తూ..తూ..మంత్రంగా విచారణ చేస్తారా..లేక ఉన్నతాధికారి ఆదేశాల మేరకు నిష్పక్షపాతం గా విచారణ జరిపి ఫిర్యాదారునికి న్యాయం చేస్తారా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.

## సమాచార హక్కు రక్షణ చట్టన్ని దుర్వినియోగం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కొత్తగూడెం 1వ టౌన్ పోలీస్ స్టేషన్లో సతీష్ గుండపునేని ఫిర్యాదు...

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 08 (విజయం న్యూస్):** సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రిజిస్ట్రేషన్ నెంబర్ 751/2018



సంబంధించిన రాష్ట్ర బాధ్యుల నుంచి ఎటువంటి ఆదేశాలు లేనప్పటికీ పి.లక్ష్మీనారాయణ డిస్ట్రిక్ట్ ఇన్చార్జిగా,మొహమ్మద్ రియాజ్ జాయింట్ సెక్రెటరీగా, రెహానా సంయుక్త కార్యదర్శిగా చలామణి అవుతూ నకిలీ లెటర్ ప్యాడ్ తయారు చేయించి అధికారులను లెటర్ ప్యాడ్ల ద్వారా దరఖాస్తులు ఇస్తూ, అధికారులను, సమాజాన్ని మోసం చేస్తున్నందున వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సతీష్ గుండపునేని ఆధ్వర్యంలో సంఘ సభ్యులు కొత్తగూడెంలో శనివారం 1వ టౌన్ పోలీస్ స్టేషన్లో వారిపై ఫిర్యాదు చేసినారు. ఈ సందర్భంగా సతీష్ గుండపునేని మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ ఆదేశానుసారం ప్రస్తుతం తాను జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నానని కానీ ది. 22/9/2022న రెహానా సంయుక్త కార్యదర్శిగా చెప్పుకుంటూ నకిలీ లెటర్ ప్యాడ్ తయారు చేయించి, స్టాంప్ వేసి సంతకం చేసి డి.ఈ. వో, కార్యాలయం ముందు సమాచారం కొరకు దరఖాస్తు చేయడం వారి మోసపూరితనానికి నిదర్శనం అన్నారు. వీరు గత కొన్ని రోజులుగా మా సంఘ పేరు చెప్పుకొని అక్రమాలకు పాల్పడుతున్నట్టు తెలిసినదని, మరెవరూ మోసపోవద్దని అన్నరు. ఇప్పటికైనా వారు తమ తప్పుడు ఆలోచనలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, మహిళా కన్వీనర్ పూనం పద్మ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## నేడు జరగబోయే సంగీత విభావరిని విజయవంతం చేయండి

**(ఖమ్మం-విజయం న్యూస్):** గాన గంధర్వ గాయకులు పద్మశ్రీ స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు శతజయంతి ఉత్సవాలలో భాగంగా "స్వర మాధురి కల్చరల్ యూనిట్", ఖమ్మం వారి ఆధ్వర్యంలో సిని సంగీత విభావరి ఆదివారం భక్తరామ దాసు కళాక్షేత్రంలో సాయంత్రం 6 గంటల నుండి జరుగుతుందని ఘంటసాల గళము నుండి జాలువారిన ఆనాటి అతి మధురమైన గీతాలను ఆలపించబడు తాయని కావున కళాకారులు, కళాహృదయులు, కళాపోషకులు, కళాప్రేక్షక మహాశయులు మరియు ఘంటసాల అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై అద్భుతమైన ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసినదిగా స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం అధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు , జనరల్ సెక్రటరీ దార సత్యానందం , సీనియర్ సింగర్ వి.వి.రెడ్డి , వర్ధమాన గాయకులు S. ప్రకాష్ , పిన్నెల్లి యాదగిరిలు కోరారు.

సీనియర్ గంటసాల గాయకులు ప్రొఫెషనల్ సీనియర్ సింగర్ పీవీ రమణ (కాకినాడ), సీనియర్ గాయని శ్రీమతి ఎస్కె.రాణి (తెనాలి) స్థానిక గాయనీ గాయకులు గీతాలను ఆలపిస్తారు అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి , విశిష్ట అతిథి హైకోర్టు న్యాయవాది ఈశ్వర్ ప్రగడ హరిబాబు లు పాల్గొంటారని తెలిపారు .

### ఐ జే యు నేషనల్ కౌన్సిల్ మెంబర్లుగా

## రాంనారాయణ, రవీంద్ర శేషు ఎన్నిక

- **అభినందనలు తెలిపిన ఖమ్మం జిల్లా ఐజేయు నేతలు**

**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్):** తెలంగ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్( టి యు డబ్ల్యూ జే- ఐ జేయు) నేషనల్ కౌన్సిల్ మెంబర్లుగా ఖమ్మం జిల్లా కు చెందిన సీనియర్ జర్నలిస్టులు కట్టే కోల రాంనారాయణ, అమరవాది రవీంద్ర శేషు లు





ఎన్నికయ్యారు. ఇటీవల వీరిద్దరి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్న రాం నారాయణ గత 30 ఏళ్లుగా పత్రిక రంగంలో పనిచేస్తున్నారు. ఆంధ్రజ్యోతి, ప్రజాశక్తి పత్రికలో సుధీర్ఘ కాలం గా పనిచేసి ప్రస్తుతం 'దృక్పథం' సంపాదకులుగా వ్యవహరిస్తున్నారు .అదేవిధంగా మరో నేషన్ కౌన్సిల్ మెంబర్ రవీంద్ర శేషు గత మూడు దశాబ్దాలుగా పత్రిక రంగంలో పని చేస్తున్నారు.

ఉదయం, ఏపీ టైమ్స్ , హాన్స్ ఇండియా దినపత్రికలో, హెచ్ఎంటీవీలో పనిచేసిన రవీంద్ర శేషు ప్రస్తుతం డెక్కన్ క్రానికల్ ఇంగ్లీష్ దినపత్రికకు ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్గా వ్యవహరిస్తున్నారు.

ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నుంచి నేషనల్ కౌన్సిల్ మెంబర్లు గా ఎన్నికైన రాం నారాయణ, రవీంద్ర శేషు లనూ టి యు డబ్ల్యూ జే (ఐజేయు) ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు మైసపాపారావు, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కనకం సైదులు , ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వ నేని వెంకట్రావు, అక్రిడేషన్ కమిటీ మెంబర్ గోగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాటేటి వేణుగోపాల్, జిల్లా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు కార్యదర్శి జాకీర్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు.



## పోడు భూములన్నిటికీ హక్కు పత్రాలు ఇవ్వాలి

**మణుగూరు అక్టోబర్ 08 (విజయం న్యూస్):** సాగులో ఉన్న పోడు భూములన్నిటికి హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి కోడిశాల రాములు డిమాండ్ చేశారు. శనివారం రేగలగండి గ్రామంలో జరిగిన పోడు సదస్సులో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అర్హులందరికీ అర్హులందరికీ పట్టాలి వాలన్నారు మణుగూరు మండలంలో సమగ్ర సర్వే జరిపి ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టా ఇవ్వాలన్నారు గతంలో వేసిన అటవీ హక్కుల కమిటీలను రద్దు చేయొద్దన్నారు సాటిలైట్ మ్యాప్ ల పేరుతో గిరిజనులను వేధించడం సరికాదన్నారు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం పోడు సాగుదారులకు పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది అన్నారు తోడు సాగుదారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గుండి రమేష్, గుండి భీమయ్య, వీరయ్య, మడకం దేవయ్య, గుండి దేవా, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 11 వరకు డిగ్రీ ప్రవేశాలు పొడిగింపు

**- ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్**

**మణుగూరు అక్టోబర్ 8 విజయం న్యూస్:** దసరా సెలవుల నేపథ్యంలో విద్యార్థులకు డిగ్రీ ప్రవేశాలకు కలిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఉన్నత విద్యా మండలి కన్వీనర్ డాక్టర్ లింబాద్రి డిగ్రీ ప్రవేశాలకు అక్టోబర్ 11 వరకు



అవకాశం కలిగించడం జరిగింది. కావున ఇంతవరకు దోస్త్ ఆన్లైన్ చేయని ఇంటర్, పాలిటెక్నిక్ డిప్లమా, ఎమ్మెల్టీ, ఇతర ఇంటర్ సమానమైన కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు నందు చేరాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ పత్రికా ప్రకటనలో కోరారు. విద్యార్థులు ఆధార్ లింక్ కలిగిన మొబైల్ తీసుకొని ఏ మీసేవ సెంటర్ నందు అయినా, కళాశాల దోస్త్ సెంటర్ నందు అయినా సంప్రదించి ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ ను 99665 21491, దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రమేష్ బాబును 83282 58828, దోస్త్ టెక్నికల్ అసిస్టెంట్ జబ్బార్ ను 98498 68823 సంప్రదించి తెలుసుకోవచ్చని తెలిపారు.

## ఫోటో షాపులో రేట్లపై తనిఖీ చేసిన జిల్లా అధ్యక్షులు వేములూరి నాగరాజు దేవర

**వైరా అక్టోబర్ 08 ( విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండల కేంద్రంలో ఉన్న పలు ఫోటో స్టూడియోలో రేట్లు విషయాలపై తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వేములూరి నాగరాజు దేవర మాట్లాడుతూ వైరా లో రింగ్ రోడ్ సెంటర్ నందు ప్రేమ్ జీ స్టూడియో లో ఫొటోస్ రేట్లు విషయాలు అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ఫోటో స్టూడియో షాప్ యాజమాన్యం అందరూ కూడా తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ కమిటీ రేట్లు అందరు కూడా అనుకూలంగా పాటించాలని లేనియెడల ఎవరు అయినా



పాటించకపోతే వారిపై యూనియన్ కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలోని ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫర్స్ నాయకులు ఎక్కిరాల శ్రీనివాసరావు వైరా మండల మాజీ అధ్యక్షులు ముత్యాల నాగేశ్వరరావు వైరా మండల ఫోటోగ్రాఫర్ల ఉపాధ్యక్షుడు కాకా టి వినోద్ కుమార్ మహారాజ్ ప్రేమ్ జీ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన కోసూరి శ్రీనివాసరావు నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్

**వైరా అక్టోబర్ 08 (విజయం న్యూస్):** వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వైరా నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్గా ఎన్నికైన కోసూరు శ్రీనివాసరావుకి నియామక పత్రం నీ శాసనసభ్యులు



లావుడియా రాములు నాయక్ అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజులలో నిబద్ధతగా క్రమశిక్షణగా పార్టీ కోసం అహర్నిశలో పనిచేసే ప్రతి ఒక్కరికి కూడా ఇలాంటి మంచి మంచి పదవులు పొందుతారని అందుకు పార్టీ అభివృద్ధికి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కుఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మార్కెట్ చైర్మన్ బీడీకే రత్నం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు జడ్పిటిసి నంబూరు కనకదుర్గ జిల్లా దిశ కమిటీ సభ్యులు కట్ట కృష్ణ అర్జున్ రావు జిల్లా నాయకులు రాయల పుల్లయ్య ఏనుకూరు మండల అధ్యక్షులు భానోత్ సురేష్ కొనిజర్ల మండల ప్రధాన కార్యదర్శి పరికిపల్లి శ్రీనివాసరావు సుడా డైరెక్టర్ బండార్ కృష్ణ ఏలూరు శ్రీనివాసరావు, ఒకటో వార్డు కౌన్సిలర్ డేడి కుమారి కొనకంచి మోషే రామకోటయ్య చల్లగుండ్ల సురేష్ డైరెక్టర్ బాబూలాల్, వైరా నియోజకవర్గం నాయకులు చల్లా సతీష్ వైరా మండల యువజన విభాగం అధ్యక్షులు జవ్వాజి నాగరాజు చిన్న పుల్లయ్య వైరా పట్టణ నాయకులు మోటపోతుల సురేష్ సూర్యదేవర శ్రీధర్ కర్నాటి హనుమంతరావు మరికంటి శివ కోదండ రామ దేవాలయ చైర్మన్ పోలా శ్రీనివాసరావు దేవాలయ చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు కట్కూరి నరసింహారావు అద్దంకి చిరంజీవి ఆశీర్వాదం సత్యానంద్ వ్యవసాయ ప్రభుత్వ అధికారులు ఏడి బాబురావు కొనిజెర్ల ఏవో బాలాజీ వైరా ఏవో పవన్ కుమార్ వివిధ గ్రామాల పార్టీ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.



## అధ్వాన్న స్థితిలో వ్యవసాయ మార్కెట్

**ఏన్కూరు, అక్టోబర్ 8(విజయం న్యూస్):** రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఏర్పాటుచేసిన వ్యవసాయ మార్కెట్ సక్రమ నిర్వహణ లేకపోవడంతో అద్వానా స్థితికి చేరుకుంటున్నది. ఒకప్పుడు పచ్చని చెట్లు పూల మొక్కలతో కలకలలాడిన వ్యవసాయ మార్కెట్ నేడు వెలవెలబోతున్నది. ఏన్కూరు ప్రధాన రోడ్డుకు పక్కన, మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఈ వ్యవసాయ మార్కెట్ కు గేట్లు సరిగా లేవు. ప్రధాన రోడ్డు నుంచి లోపలికి వెళ్లే రోడ్డు బురద మాయంగా మారి అసౌకర్యాన్ని కలిగిస్తుంది. మార్కెట్ కమిటీలు పలు అభివృద్ధి పనులు లక్షల రూపాయలు వెచ్చించే అధికారులు ఈ కొద్ది రోడ్డును బాగు చేయించకపోవడం శోచనీయం. పాత గోడౌన్లపై రేకులు దెబ్బతిని కురుస్తున్నాయి. పరిశుభ్రత లోపించింది. ఫలితంగా దోమలు పెరిగాయి. గేట్లు సరిగా లేకపోవడంతో ఎవరు పడితే వారు లోపలికి వెళ్లి తమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ మందు సీసాలు దర్శనమిస్తున్నాయి. లక్షల రూపాయలు వ్యయం చేసి నిర్మించిన ప్లాట్ ఫామ్ లు పిచ్చి చెట్లతో, మందు సీసాలతో దర్శనమిస్తున్నాయి. వ్యవసాయ మార్కెట్లో సుమారు కోటిన్నర రూపాయలతో గోడౌన్ నిర్మించారు. వీటన్నింటికీ రక్షణ లేకుండా పోయింది. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.







# రాజగోపాల్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సిపిఐ నాయకులు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 08(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఏఐటీయూసీ ఆఫీస్ నుండి సిపిఐప్రదర్శనగా బయలుదేరి మునుగోడు ఎన్నికల సభలో కమ్యూనిస్టులపై నోరు జారిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖబడ్దార్ అంటూ స్లొగన్స్ ఇచ్చుకుంటూ సిపిఐ నాయకులు



సారపాక సెంటరు వెల్లి సెంటర్ లో రాజగోపాల్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ముువ్వా వెంకటేశ్వరావు సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖబర్దార్ రాజగోపాల్ రెడ్డి కమ్యూనిస్టు జోలికి వస్తే నీకు తగిన బుద్ధి చెప్తావని కమ్యూనిస్టులు అంటే నీలాంటి మోసగాళ్లు 420 గాళ్లు కాదనిక ఈ చరిత్ర అందరికీ తెలుసని కాంగ్రెస్ లో గెలిచి ఎన్నో పదవులు అనుభవించి కన్నతల్లి లాంటి కాంగ్రెస్ని మోసం చేసి బిజెపితో మోసా కారు ఒప్పందం చేసుకొని కోట్లాది రూపాయల లబ్ది పొంది కమ్యూనిస్టులను అనటానికి నీకు అర్హత లేదని నువ్వు బహిరంగ క్షమాపణ చెప్పుకుంటే నీకు తగిన గుణపాఠం చెప్తావని జరగబోయే మునుగోడు ఎన్నికల్లో ప్రజలే నీకు తగిన గుణపాఠం చెబుతారని నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సబ్కాం నాగేశ్వరావు, సుబ్బారెడ్డి,ఎండి సాజిద్, జహీర్ వంకాయలపాటి నాగేశ్వరావు, మహిళా నాయకురాలు గౌస్య బేగం,ఎస్ జనార్దన్, సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వైరా రూరల్ మరియు పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్

**వైరా అక్టోబర్ 08 ( విజయం న్యూస్):** వైరా మండలం ముసలిమడుగు గ్రామంలో గోపాల్ రావు సతీమణి ముసలి మడుగు గ్రామదీపిక మల్లేశ్వరి అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మల్లీశ్వరి భౌతిక దేహం పై పూలుమాల వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ,అలాగే వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా వైరా పట్నంలో నివాసముంటున్న షేక్ షోందు ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటి దగ్గరకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల అకాల మరణం చెందిన వైరా మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు షేక్ బిబా సాహెబ్ తండ్రి దశాదిశ కర్మకు హాజరై వారి ఫోటోకి పూలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా బ్రాహ్మణ పల్లి కి చెందిన మేకల లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న



విషయం తెలుసుకొని ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు అన్ని విధాల అందరికీ అందుబాటులో ఉంటానని ,ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు



రాష్ట్ర మార్కెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ,మున్సిపల్ చైర్మన్ సూతకానీ జైపాల్ ,మార్కెట్ చైర్మన్ బీడీకే రత్నం ,మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, జడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, పనితి సైదులు,జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావ్, జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ ,మచ్చ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం బ్యాక్ వాటర్ సమస్యపై ఏపి, సిడబ్ల్యూసి

# ఉమ్మడి సర్వేతో బూర్గంపహాడ్ ముంపుని గుర్తించాలి

- కె.వి రమణ జేఏసీ కన్వీనర్
- 51వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



**బూర్గంపహాడ్, అక్టోబర్ 08(విజయం న్యూస్):** బూర్గంపాడు మండలం లోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి “2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ & ఆర్ పరిహారం” అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు నేటికీ 51వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో కూర్చున్నవారు జేఏసీ కన్వీనర్ కే. వి. రమణ, కుంజా వెంకటరమణ, గనెబోయిన కోటేశ్వరి,సిఐటియూ నాయకులు బర్ల తిరుపతిరావు, పి అమరావతి, గనెబోయిన ఉమా, గనెబోయిన వెంకమ్మ, బుర్ర సోవమ్మ, మారపాక ముత్తమ్మ, వేల్పుల వెంకటేశ్వర్లు తదితరులు. శుక్రవారం జరిగిన సిడబ్ల్యుసి సమావేశాన్ని ఉద్దేశించి జ్టేఏసి కన్వీనర్ కే. వి రమణ మాట్లాడుతూ శుక్రవారం ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి పంకజ్ కుమార్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన సి డబ్ల్యూ సి సమావేశంలో తెలంగాణ, చతిస్గడ్, ఒరిస్సా రాష్ట్రాల సాంకేతిక నిపుణులు, ఇరిగేషన్ అధికారులు అభ్యంతరాల మేరకు పోలవరం బ్యాక్ వాటర్ సమస్యపై సి డబ్ల్యూ సి ఏపీ ఆధ్వర్యంలో ఒక సంయుక్త కమిటీని నియమించి ఉమ్మడి సర్వే నిర్వహిస్తామని సి డబ్ల్యూ సి పేర్కొనడాన్ని స్వాగతించారు. తెలంగాణలో గోదావరి పరివాహక ప్రాంతంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో బ్యాక్ వాటర్ ముంపు కారణంగా బూర్గంపహాడ్ మండలం లో 12 గ్రామాలు పూర్తిగా నీట మునుగుతున్నాయని వందల ఎకరాల సాగుభూమి నీట ములుగు తున్నదని తద్వారా ప్రజల జీవనం అస్తవ్యస్తం అవుతుందని దీనిని ప్రభుత్వాలు గుర్తించాలని మండల కేంద్రంలో 51 రోజులుగా బూర్గంపాడు మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేస్తూ వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వాల దృష్టికి సమస్యను తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. తద్వారా ఈ సమస్యను పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఈ సమస్యను అసెంబ్లీలో కూడా ప్రస్తావించటం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున నిపుణుల కమిటీ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సీడబ్ల్యూసీ సమావేశంలో గట్టిగా వాదనలు వినిపించి పోలవరం బ్యాక్ వాటర్ ముంపు తీవ్రతను కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకురావడంలో సఫలీకృతులయ్యారని హర్షం వ్యక్తం చేశారు. అందరి సహకారంతో మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు 51 యొక్క రోజులు పూర్తి చేసుకున్నామని గుర్తు చేసుకున్నారు. అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో అనేక నిరసన కార్యక్రమాల ఫలితంగా భవిష్యత్తులో బూర్గంపాడు మండలాన్ని పోలవరం ముంపు మండలం గా గుర్తించి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం కచ్చితంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వస్తుందనే నమ్మకంతో సోమవారం మండల కేంద్రంలో విజయోత్సవ సభను నిర్వహించ తలపెట్టామన్నారు.

ఈ యొక్క విజయోత్సవ సభలో అఖిలపక్ష జేఏసీ నాయకులు, కుల సంఘాలు, మహిళా సంఘాలు, రైతు సంఘాలు, మైనార్టీ సంఘాలు, ఆటో యూనియన్ సంఘాలు, వర్తక సంఘము, గ్రామ పెద్దలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నిన్న జరిగిన సి డబ్ల్యూ సి సమావేశంలో పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ముంపు తీవ్రత సమస్యపై గట్టిగా వాదనలు వినిపించిన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## కరోనాతో మృతి చెందిన కార్మికుడికి

# ఎక్స్ గ్రేషియా చెల్లించని యాజమాన్యం....

- కరోనాతో మృతి చెందిన మధుసూదన్ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా 15 లక్షలు చెల్లించాలి.
- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కే సి ఎస్ పి డిజియం సురేష్ కి దరఖాస్తు అందజేసిన రాజేశ్వరి మరియు కాంట్రాక్ట్ కార్మికులు.



**మణుగూరు రూరల్ అక్టోబర్ 8(విజయం న్యూస్):** కరోనా తొలివేవ్ లో కోవిడ్ పాజిటివ్ తో మృతి చెందిన కొండాపురం సిఎస్పి కాంట్రాక్ట్ కార్మికుడు పంగా మధుసూదన్ కుటుంబానికి కార్మిక సంఘాలతో యాజమాన్యం చేసుకున్న ఒప్పందం ప్రకారం 15 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని కోరుతూ కొండాపురం సిఎస్పి కాంటాక్ట్ కార్మికులు ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మధుసూదన్ సతీమణి రాజేశ్వరి సి ఎస్ పి, డి జి ఎం ఎస్ సురేష్ కి దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నా సర్ పాషా మాట్లాడుతూ .మధుసూదన్ మృతితో ఆయన కుటుంబం అనాథలయ్యారని ఇద్దరు ఆడపిల్లలు చదువుకుంటున్నారని వాళ్ళ కష్టాలు వర్ణనా తీతమని వీలైనంత త్వరగా ఆ కుటుంబానికి ఎక్స్గ్రేషియా అందేలా చూడాలని నా సర్ పాషా సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పంగ రాజేశ్వరి,కాంట్రాక్ట్ కార్మికులు సంజీవరావు, వీరభద్రం లక్ష్మీనారాయణ , భద్రం, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, సాంబయ్య, లింగయ్య, జానయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్చార్జ్లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.